హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం : సిఐ

భీమవరం టౌన్ : పోలీసు శాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని వన్ టౌన్ సిఐ నాగరాజు అన్నారు. ఆదివారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో హోంగార్డ్స్ ఏర్పాటు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ వరదలు సంభవించినప్పుడు, ఎన్నికల సమయంలో, రోజువారీ విధులలో హోంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ హోంగార్డ్స్ ఏర్పాటు దినోత్సవాన్ని పురస్కరించుకుని విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది హోంగార్డ్సులను సత్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రాము, గోపిశెట్టి కృష్ణారావు పాల్గొన్నారు.

మండలి విజేత ఎవరు..?

నేడే టీచర్స్ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ - తేలనున్న అభ్యర్థుల భవితవ్యం - ఫలితాలపై అందరిలోనూ ఉత్కంఠ

ప్రజాశక్తి - భీమవరం, కాకినాడ

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాల కోసం ఆరు జిల్లాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. మండలి పోరులో గెలిచేదెవరంటూ ఈ జిల్లాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ సోమవారం జరగనుండడంతో అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. కాకినాడ జెఎన్‌టియు ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని 116 కేంద్రాల్లో 92.62 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 16,737 మంది ఓటర్లుగాను, 15,502 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓట్ల లెక్కింపునకు సిద్ధమైన కౌంటింగ్ కేంద్రం

భారీ భద్రత నడుమ కౌంటింగ్..

పోలింగ్ అనంతరం బ్యాలెట్ బ్యాక్స్‌లను అత్యంత భద్రతా ఏర్పాట్లతో గురువారం రాత్రి కాకినాడ జెఎన్‌టియు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చారు. అక్కడ సాయుధ దళాలు, సిసి కెమెరాల నిఘాతో పటిష్టమైన రక్షణలో ఉంచారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ సన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో భారీ భద్రత నడుమ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొత్తం ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉండడం వల్ల ప్రక్రియ త్వరగానే పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రిటర్నింగ్ అధికారి, ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో ఉదయం 6.30 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తెరుస్తారు. బ్యాలెట్ బాక్స్‌లను కౌంటింగ్ కేంద్రాలకు తరలించి ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమవుతుంది.

ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేసిన బాక్సులు

లెక్కింపు ప్రక్రియ ఇలా...

జెన్‌టియు ఆవరణలోని అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ కింద ఫ్లోర్‌లో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 14 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం 9 రౌండ్లలో లెక్కింపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. మెయిన్ కౌంటింగ్ రెండు రౌండ్లలో పూర్తి చేస్తారు. దాదాపు 140 మంది సిబ్బంది కౌంటింగ్‌లో పాల్గొంటారు. స్ట్రాంగ్ రూమ్‌లను పోటీచేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో తెరుస్తారు. ఉదయం 6 గంటల వరకూ పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌కు చేరుకోవాలి. బ్యాలెట్ బాక్సులు ముందుగా ఏజెంట్లచే పరిశీలించి వారి సంతకం తీసుకున్న తర్వాతే తెరుస్తారు. లెక్కింపు కేంద్రంలోకి వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు సెల్‌ఫోన్లు గాని, పెన్నులు, పుస్తకాలు గానీ తేవడాన్ని అనుమతించరు. ఏజెంట్లకు ఎన్నికల అధికారులే పెన్సిళ్లు, నోట్‌బుక్‌లు అందిస్తారు. 116 పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చిన ఓట్ల లెక్కింపు చేపడతారు. ఒక్కో టేబుల్‌పై బ్యాలెట్ పత్రాలను ఉంచిన అనంతరం 25 బ్యాలెట్ పత్రాలకు ఒకటి చొప్పున కట్ట కడతారు. కట్ట కట్టిన బ్యాలెట్ పత్రాలను తెరిచి అందులో చెల్లనివి, చెల్లుబాటయ్యే ఓట్లను రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో వేరు చేస్తారు. మొదటి ప్రాధాన్య ఓట్లను అభ్యర్థుల వారీగా లెక్కిస్తారు. ఇలా 14 టేబుళ్లపైనా ఏకకాలంలో ప్రక్రియ జరుగుతుంది. టేబుల్‌కు వేయి చొప్పున 14 వేల ఓట్లు ఏకకాలంలో లెక్కిస్తారు. డౌట్ ఉన్న ఓట్లను ప్రతి టేబుల్ వద్దా ఉన్న వేరే బాక్స్‌లో వేస్తారు. వాటిని రిటర్నింగ్ అధికారి, అభ్యర్థి, ప్రధాన ఏజెంట్ సమక్షంలో ఎవరికి ఏయే ఓట్లు పడ్డాయి, అందులో చెల్లనివి ఏయే ఓట్లు అనేది తేలుస్తారు. రెండో మెయిన్ రౌండ్లో మిగిలిన ఓట్లను మొదటి ప్రక్రియ మాదిరిగానే లెక్కిస్తారు. మిగిలిన ఎన్నికలకు భిన్నంగా ప్రిఫరెన్సియల్ ఓటింగ్ విధానంలో జరిగే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో పాటు, అవసరమైనప్పుడు బదిలీ ద్వారా తదుపరి ప్రాధాన్యతా ఓట్లను కూడా లెక్కిస్తారు.

మొత్తం పోలైన ఓట్లలో వాలీడ్ ఓట్లను రెండుతో భాగించగా వచ్చిన సంఖ్యకు ఒకటి కలిపి విజేతను నిర్ణయించేందుకు అవసరమైన కోటా సంఖ్యను నిర్ధారిస్తారు. ఎవరైనా ఒక అభ్యర్థికి నిర్దేశిత కోటా సంఖ్య ఓట్లు వచ్చే వరకూ ఎలిమినేషన్ రౌండ్లు నిర్వహించి విజేతను నిర్ణయిస్తారు.

7 గంటల సమయం..?

ఈసారి ఆరుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. 15,502 ఓట్లు లెక్కించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో లెక్కింపునకు దాదాపు 7 గంటల సమయం పట్టనుంది. ఓట్లను కట్టలు కట్టడానికి 4 గంటల సమయం పట్టే అవకాశం ఉంది. అంటే ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ కట్టలు కట్టే ప్రక్రియ జరుగుతుంది. ఆ తర్వాత మొదటి రౌండ్ ఫలితం మధ్యాహ్నం సుమారు రెండు గంటల్లోపే తెలిసే అవకాశం ఉంది. మొత్తం ఫలితాలు తెలియాలంటే సాయంత్రం 4 గంటల వరకూ సమయం పట్టే అవకాశం ఉంది. అయితే మొదటి రౌండ్‌లోనే మొదటి ప్రాధాన్యతా ఓట్లలో స్పష్టత వస్తే విజేత ఎవరనేది ఒక అంచనా వస్తుందని ఏజెంట్లు చెబుతున్నారు. పోలైన ఓట్లలో చెల్లని ఓట్లను తీసేయగా మిగిలిన ఓట్లలో తొలి ప్రాధాన్యత ఓట్లు సగానికంటే ఒకటి ఎక్కువ వస్తే వారిని విజేతగా పరిగణిస్తారు.

గెలిచేదెవరు...?

ఉపాధ్యాయ ఎంఎల్‌సి పోరు ఈ సారి కూడా అడ్డదారుల్లో విజయం సాధించాలనుకునే వారికి వ్యతిరేకంగా సాగినట్లు కనిపిస్తుంది. బరిలో ఆరుగురు అభ్యర్థులు ఉండగా ప్రధానంగా ఇద్దరి మధ్య పోటీ నెలకొంది. 30 వరకూ ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపర్చిన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి, తూర్పుగోదావరి జిల్లా మండపేటకు చెందిన రిటైర్డ్ అధ్యాపకులు గంధం నారాయణరావు మధ్య ప్రధానంగా పోటీ ఉంది. గతంలో జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులను ప్రలోభాలకు గురిచేసి గెలవాలని ప్రయత్నాలు జరిపిన కార్పొరేట్ అభ్యర్థులు పరాజయం చెందారు. ఈ సారి కూడా అదే సీను పునరావృతం కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నిరంతరం ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై పోరాటాలు జరపడమే కాకుండా వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సాబ్జీకు ఎక్కువ మద్దతు దక్కిందని పిడిఎఫ్ భావిస్తుంది.

స్ట్రాంగ్ రూమును సందర్శించిన జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ..

జెన్‌టియులోని బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలోని ఉమ్మడి తూర్పు - పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రి భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌ను ఆదివారం జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఆయన పరిశీలించారు.

అదానీని అరెస్టు చేయాలి

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అంతర్జాతీయ స్థాయిలో అవినీతికి పాల్పడి వేల కోట్ల రూపాయలు కుంభకోణం చేసిన ప్రముఖ వ్యాపారవేత్త అదానీని అరెస్ట్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు ఐల్యాండ్ వద్ద ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో నేరాలకు, అవినీతికి పాల్పడి వేలకోట్ల రూపాయలు ముడుపులు చెల్లించి రాష్ట్ర ప్రజలపై అదనపు భారాలు మోపే విధంగా విద్యుత్ ఒప్పందాలు చేసుకున్న అదానీని తక్షణం అరెస్టు చేయాలన్నారు. ఆ కంపెనీతో చేసుకున్న ఒప్పందాలు అన్నింటినీ రద్దు చేసి రాష్ట్ర ప్రజల సంపదను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఒప్పందం సందర్భంలో అదానీకి వేల కోట్ల ఆదాయం తెచ్చేలా గత వైసిపి ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుందని విమర్శించారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్ల ఒప్పందం రద్దు చేసి, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మాయ మాటలు చెప్పి, అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లు బిగించడం సిగ్గుచేటని విమర్శించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడిన అదానీని తక్షణం అరెస్ట్ చేసి, విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను ఆపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదానీతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ, రాష్ట్ర సంపదలను లూటీ చేసిన అదానీని కాపాడుతున్న బిజెపి, టిడిపి కూటమి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీను, శిద్దిరెడ్డి శేషు, పోతు శ్రీను, పెనుగంటి దుర్గ, పూడి బాలాజీ, కాలపురెడ్డి కొండలరావు, గాలి శివ, మిద్దె జాను, గుర్రం శ్రీను పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు

2కె రన్‌ను విజయవంతం చేయాలి

మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు:పాలకొల్లులో ఈ నెల 15న సేవ్ ది గర్ల్ ఛైల్డ్ పేరుతో చేపట్టనున్న 2కె రన్ విజయవంతానికి కృషి చేయాలని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ఆదివారం పట్టణంలోని అన్ని పాఠశాలల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఆడపిల్లలను రక్షించుకుందాం, భ్రూణ హత్యలు నిర్మూలిద్దాం, దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికడదామనే నినాదంతో, ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గతంలో వలే ఈ సారి కూడా విద్యా సంస్థల నిర్వాహకులు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఆడపిల్లలే జాతికి నిజమైన సంపద అని, ఆ సంపదను కాపాడుకోవడానికి ప్రతిఒక్కరూ కలిసి రావాల్సి ఉందని తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డారని తెలిపారు. రాష్ట్రంలో వేల మంది పిల్లలు అపహరణకు గురవుతున్నా ఏనాడూ నోరు మెదపలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాలను అరికట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వైసిపి దుర్మార్గ పాలనలో ఇబ్బంది పడ్డ మహిళలందరికీ పెద్దన్నలా చంద్రబాబు అండగా ఉండి న్యాయం చేస్తున్నారని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

నిర్వాహకులతో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

28, 29 తేదీల్లో భీమవరం బాలోత్సవాలు

ప్రజాశక్తి - భీమవరం, భీమవరం టౌన్

భీమవరంలో ఈ నెల 28, 29 తేదీల్లో భీమవరం బాలోత్సవాలు నిర్వహించనున్నట్లు బాలోత్సవం నిర్వహణ కమిటీ తెలిపింది. శ్రీరామపురం గాంధీ కస్తూరిబా భవనంలో బాలోత్సవ కమిటీ, కో ఆర్డినేటర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. భీమవరం బాలోత్సవం అధ్యక్షులు, వసుధ ఫౌండేషన్ కన్వీనర్, రిటైర్డ్ డిఇఒ ఇందుకూరి ప్రసాదరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 28, 29వ తేదీల్లో రెండు రోజుల పాటు చింతలపాటి బాపిరాజు హైస్కూల్లో బాలోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు. డ్రాయింగ్ కాంపిటేషన్స్, అకాడమిక్ అంశాలు, కల్చర్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలకు భీమవరం పట్టణ, మండల, పాలకోడేరు, వీరవాసరం, ఉండి, కాళ్ల, ఆకివీడు మండలాల నుంచి ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ బాలోత్సవాల్లో పాల్గొని విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పిల్లల్లోని ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు తమ వంతు కృషి ఉంటుందన్నారు. భీమవరంలోని వివిధ ఎన్‌జిఒ సంస్థల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో మంతెన రామలింగరాజు ట్రస్టు ఛైర్మన్ ఝాన్సీ, రిటైర్డ్ ప్రొఫెసర్ కలిదిండి సుబ్బరాజు, మానవత అధ్యక్షులు పెనుమత్స రామ్మోహనవర్మ, ఛైర్మన్ బుద్దరాజు వెంకటపతిరాజు, జెవివి నాయకులు మల్లుల శ్రీనివాస్, జి.శిరీషజ్యోతి, సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, శశి స్కూల్ డైరెక్టర్ మురళీకృష్ణ, బాలోత్సవ కమిటీ సభ్యులు గాతల జేమ్స్, పాకలపాటి సీతారామరాజు, జి.రఫాయేలు, జి.ధనుష్, వి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఏర్పాట్లుపై చర్చిస్తున్న బాలోత్సవ నిర్వహణ కమిటీ

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యరంగ ప్రవేశం

ప్రజాశక్తి - వీరవాసరం

కొణితివాడ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఆదివారం మల్లుల సంతోష్ కుమార్ కూచిపూడి నృత్య రంగప్రవేశం చూపరులను తనివితీరా ఆకట్టుకుంది. ఆదివారం కొణితివాడ జిల్లా పరిషత్ హై స్కూల్లో తన నృత్య రంగ ప్రవేశాన్ని సంతోష్ కుమార్ ప్రారంభించారు. వీరవాసరం మండలం కొణితివాడ, నరసన్నచెరువుపాలెం గ్రామానికి చెందిన మల్లుల సంతోష్‌కుమార్ ప్రాథమిక, ఉన్నత విద్యను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసించారు. 10వ తరగతి పూర్తయిన తరువాత నూజివీడు ట్రిపుల్ ఐటీలో చేరి చదువును పూర్తి చేశారు. ప్రస్తుతం జర్మనీలోని బాష్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ, కూచిపూడి నృత్యంలో సాధన చేస్తున్నారు. చిన్నతనం నుంచి కూచిపూడి నృత్యంపై ఆసక్తి ఉన్న సంతోష్‌కుమార్ గ్రామంలోని వే ఙుగోలస్వామి ఆలయ పూజారి బాబు వద్ద మొదటిసారిగా నృత్యం నేర్చుకున్నారు. అనంతరం బెంగుళూరులోని నూపుర అకాడమీలో ఉదయకాంత్ అనే గురువు వద్ద సాధన చేశారు. మొదటిసారిగా స్వగ్రామంలో కూచిపూడి నృత్యం రంగప్రవేశం చేయాలనే ఆకాంక్షతో ఇక్కడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భారత నృత్య కళ అంతరించకుండా సాహితీ ప్రదర్శనల ద్వారా కూచిపూడి నృత్యకళ పునర్జీవం చెందడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి సభ్యుడు గుండా జయప్రకాష్ నాయుడు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు.

నృత్యం చేస్తున్న సంతోష్ కుమార్

వాతావరణంలో మార్పు.. రైతుల్లో గుబులు

వాయుగుండం హెచ్చరికలతో అన్నదాతల ఆవేదన

ఆచంట : వాయుగుండమని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల గుండెల్లో గుబులు మొదలయ్యింది. చేతికి అంది వచ్చిన పంట ఎక్కడ చేజారి పోతుందో అని రైతుల కంటిమీద కునుకు ఉండడం లేదు. వర్షంపడితే ఒక్క గింజ కూడా దక్కదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, ఈ తరుణంలో తుపాను వస్తే మిగిలేది కన్నీరే అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాయుగుండం హెచ్చరికలతో వరి రైతుల్లో గుబులు మొదలయ్యింది. మండలంలో 10,103 ఎకరాల్లో సార్వా సాగు చేయగా, ఇప్పటికే 50 శాతం వరకు కోతలు పూర్తయ్యాయి. ప్రస్తుతం మండలంలో ఆచంట, కొడమంచిలి, కోడేరు, పెనుమంచిలి, వల్లూరు గ్రామాల్లో కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆచంట వేమవరంలో వరదలు, వర్షాల కారణంగా ఆలస్యంగా సాగు చేపట్టడంతో ఈ నెలాఖరు నాటికి కోతకు వస్తాయి. అయితే వాతావరణ శాఖ వాయుగుండం హెచ్చరికలు జారీ చేయడంతో రైతుల్లో అలజడి మొదలయ్యింది. ఇప్పటికే సార్వ పంటకు భారీగా పెట్టుబడులు పెట్టి రైతులు పీకల్లోతు అప్పుల్లో మునిగారు. చేతికి అందించిన పంట కూడా రాకుంటే రోడ్డున పడవలసిందేనని వాపోతున్నారు. దీనికి తోడు దాళ్వాకు సన్నద్ధం కావాలని వ్యవసాయ అధికారులు చెప్పడంతో ఇప్పటికే కొందరు రైతులు పలుచోట విత్తనాలు చల్లారు. ఈ సమయంలో వర్షం వస్తే మొలకెత్తే విత్తనాలు తేలిపోయే అవకాశం కూడా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆచంటలో ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

పప్పులు ఉడుకుతున్నాయ్..

నూనెలు కాగుతున్నాయ్..!

ఆకాశాన్నంటిన పప్పులు, వంట నూనెల ధరలు

కిలో కందిపప్పు రూ.175, మినపప్పు రూ.115

శెనగనపప్పు, పెసరపప్పు ధరలదీ అదేదారి

కిలో వంట నూనె ధర రూ.140 నుంచి రూ.155 వరకూ

వెల్లుల్లి కిలో రూ.400 దాటగా, ఎండు మిర్చి కిలో రూ.240

అత్యధిక కూరగాయల ధరలు కిలో రూ.60పైనే

ధరల అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పప్పులు, వంటనూనె, కూరగాయల ధరలు ప్రజలకు అందనంత ఎత్తుకు చేరాయి. ధరలను అదుపుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. వెల్లుల్లి, ఎండుమిర్చి వంటి నిత్యావసర ధరలు సైతం ఆకాశాన్నంటడంతో జనం బతుకులు భారంగా మారాయి. తాము ఏంచేసినా పప్పులు ఉడుకుతున్నాయ్ అని ప్రభుత్వాలు భావిస్తున్న పరిస్థితి. పౌష్టికాహారంలో కీలక పాత్ర పోషించే పప్పుల ధరలు పెరిగిపోవడంతో సామాన్యుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రస్తుతం మార్కెట్లో ధరలు చూసి జనం బెదిరిపోతున్నారు. కిలో కందిపప్పు రూ.175 పలుకుతుండగా, మినపప్పు రూ.115, శెనగపప్పు రూ.105, పెసరపప్పు రూ.120, వేపుడు శెనగపప్పు కిలో రూ.125 వరకూ పలుతుకున్నాయి. దీంతో గతంలో కిలో పప్పు ఉపయోగించే కుటుంబాలు ఇప్పుడు అరకిలో ఉపయోగిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో పౌష్టికాహార లోపంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్న పరిస్థితి నెలకొంది. సబ్సిడీపై కొన్ని సరుకులు అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయి. గతంలో నెలవారీ సరులకు ఖర్చు రూ.రెండు వేలు వెచ్చించే కుటుంబాలు ఇప్పుడు ఏకంగా రూ.నాలుగు వేలకు పైగా వెచ్చించాల్సిన పరిస్థితి. సామాన్య ప్రజానీకం రోజంతా కష్టపడితే వచ్చే సొమ్ము రూ.400 మాత్రమే. నెలలో 20 రోజులకు మించి పనులుండవు. నెలకు ఎక్కువగా లెక్కించినా రూ.ఎనిమిది వేలకు మించి ఆదాయం రాని పరిస్థితిలో జిల్లాలో లక్షల కుటుంబాలు ఉన్నాయి. మాల్స్, వ్యాపార దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులు రూ.ఏడు నుంచి రూ. తొమ్మిది వేల వరకూ మాత్రమే వేతనాలు అందుకుంటున్నారు. అంతంతమాత్రం ఆదాయం ఉన్న కుటుంబాలు ఈ ధరలతో బతుకు నెట్టుకురాలేక నానా ఇబ్బందులు పడుతున్నాయి. పప్పుల ధరలతోపాటు, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరల చూసి జనం వణికిపోతున్నారు.

వెల్లుల్లి, ఎండుమిర్చి ధరలు పైపైకి..

ఆరోగ్య రీత్యా వంటింట్లో అధికంగా ఉపయోగించే వస్తువు వెల్లుల్లి. ప్రస్తుతం వెల్లుల్లి ధర కిలో రూ.400 పలుకుతోంది. పావు కిలో అయితే రూ.110 తీసుకుంటున్నారు. దీంతో వెల్లుల్లి కొనుగోలు చేయాలంటే జనం భయపడే పరిస్థితి నెలకొంది. రోజూ తాలింపుల్లో ఉపయోగించే ఎండుమిర్చి ధర ఏకంగా కిలో రూ.240లకు చేరింది. దీంతో తాలింపుల్లో ఎండుమిర్చి వేయాలంటేనే జనం వణికిపోతున్నారు. విజయ్ అయిల్ రూ.155 వరకూ పలుకుతుండగా సన్ ఫ్లవర్ వంటి మిగిలిన వంట నూనెల ధరలు కిలో రూ.140 వరకూ పలుకుతున్నాయి. పంచదార, ఇడ్లీ రవ్వ, బొంబాయి రవ్వ వంటి నిత్యావసర వస్తువుల ధరలు సైతం భారీగా పెరిగిపోయాయి. దీంతో సామాన్య ప్రజానీకం పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతం. కూరగాయల ధరలు సైతం అంతేస్థాయిలో మండిపోతున్నాయి. కిలో అల్లం పాతది రూ.120 పలుకుతోంది. క్యారెట్ కిలో రూ.64, కాప్సికమ్ కిలో రూ.76 ఇలా ప్రతి కూరగాయ ధర కిలో రూ.60పైనే పలుకుతోంది. ప్రభుత్వం కేవలం ఉల్లిపాయల గురించి మాత్రమే మాట్లాడుతూ కాలక్షేపం చేస్తోంది. అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్న ధరలతో సామాన్యుల బతుకులు రోజురోజుకూ కష్టంగా మారుతున్నాయి. దీంతో ప్రతి వస్తువూ తక్కువ పరిణామంలో కొనుగోలు చేస్తున్నారు. దీంతో తగినంత మోతాదులో పౌష్టికాహారం అ ం ద ‌ క అనారోగ్యం పాలవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అధికారంలోకి రాకముందు ధరలు పెరిగిపోయాయంటూ గగ్గోలు పెట్టిన కూటమి పార్టీలు ఇప్పుడు నోరు మెదపడం లేదు. ధరలు అదుపుచేసి జనాలపై పెనుభారాలు తగ్గించాలని అంతా కోరుతున్నారు.

పప్పులు.. ఇతర వస్తువుల ధరలు..

వస్తువు	కిలో ధర రూ.
కందిపప్పు	175
మినపప్పు	115
పచ్చిశెనగపప్పు	105
పెసరపప్పు	120
వేపుడు శెనగనప్పు	125
చింతపండు	120
ఎండుమిర్చి	240
వెల్లులి	400
బెల్లం	58
పంచదార	45
బొంబాయి రవ్వ	50
ఇడ్లీ రవ్వ	45

కూరగాయల ధరలు.. రైతు బజార్‌లో

కూరగాయ	కిలో ధర రూ.
బీన్స్	80
కాప్సికమ్	76
అల్లం పాతది	120
క్యారెట్	64
బీట్ రూట్	60
ఉల్లి పాయలు	55
చిలకడదుంప	60
కంద	68
కర్రపెండ్లం	40
చామదుంప	44
బంగాళ దుంపలు	38

వంట నూనెల ధరలు

నూనెల రకాలు	ధర కిలో రూ.
సన్‌ఫ్లవర్	140
విజయ ఆయిల్	155
పామాయిల్	132
ఫ్రీడం అయిల్	145

15న సరిగమ సంగీత పరిషత్ రజతోత్సవ వేడుకలు

రాష్ట్రస్థాయి సినీ పాటల పోటీలు

కళాకారులు, సాహితీవేత్తలకు సత్కారం

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక లలిత కళా సాంస్కృతిక సంస్థ సరిగమ సంగీత పరిషత్ రజతోత్సవ వేడుకలకు సిద్ధమవుతుందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సింగవరపు కోటేశ్వరరావు తెలిపారు. తమ సంస్థ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా నిర్వహించే రజతోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన తమ కార్యవర్గంతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ గత 25 సంవత్సరాలుగా అభ్యుదయ కళాకారులను ప్రోత్సహిస్తూ ముందుకు నడుస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం ఈ వేడుకలను స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 15వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్ర స్థాయి సినీ పాటల పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వీరికి నగదు బహుమతులను అందజేస్తామన్నారు. ఇదే సందర్భంలో సినీ కళాకారులు, జబర్దస్త్ కళాకారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని, అనంతరం వారిని ఘనంగా సత్కరిస్తామని చెప్పారు. వారితో పాటు తమ సంస్థ 25 సంవత్సరాలు దిగ్విజయంగా ముందడుగు వేయడానికి సహకరించిన ప్రోత్సాహకులు, సంగీత సాహితీ ప్రియులను, ప్రముఖులను సత్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. జబర్దస్త్ కళాకారులు షేకింగ్ శేషు, వినోదినిగా నటించే వినోద్, ప్రముఖ సినీ నటుడు సంజీవి, రంగస్థల కళాకారులు, నిష్ణాతులు డాక్టర్ ఎంకె.రాము, డాక్టర్ కెవి రావులతోపాటు అవయవ దాన ప్రచార కర్త సావిత్రిబాయి పూలే స్వచ్ఛంద సంస్థ స్థాపకురాలు డాక్టర్ సీతామహాలక్ష్మిలతోపాటు పలువురు కళాకారులను సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా స్థానిక ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు, ఎపిఐఐటిసి ఛైర్మన్ మంతెన రామరాజు, పాల్గొననున్నట్లు కోటేశ్వరరావు చెప్పారు. సంఘ సభ్యులు అట్లూరు రంగారావు, కొల్లు వెంకన్న బాబు పాల్గొన్నారు. అనంతరం ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు.

నేరాలకు స్వస్తి పలకాలి

లేనిచో కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ

భీమవరం టౌన్ : ఎటువంటి నేరాలకు పాల్పడకుండా నేరాలకు స్వస్తి పలకాలని, లేని పక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ ఎస్ఐ నేరస్తులను హెచ్చరించారు. జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు ఆదివారం శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నేరస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. భీమవరం వన్ టౌన్, టూ టౌన్, భీమవరం రూరల్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తులకు, రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతినిత్యం మీరు చేసే పనిమీద నిఘా ఉంటుందని, ఎవరూ ఎటువంటి నేరానికి పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. జీవన విధానాన్ని మార్చుకొని జీవనోపాధి పొందాలన్నారు.

నారాయణమూర్తి, రామరాజుల మృతికి సంతాపం

పాలకొల్లు : పాలకొల్లులోని క్లాత్ అండ్ యార్న్ మర్చంట్స్ భవనంలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో ఇటీవల మృతిచెందిన పాలకొల్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి, ప్రముఖ ఆడిటర్, చాంబర్స్ కళాశాల విద్యాసంస్థల కరస్పాండెంట్ కలిదిండి రామరాజుల మృతికి సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురి చిత్రపటాలకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి సేవలను గుర్తు చేసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ ఇరువురు టిడిపి ఆవిర్భావం 1982 నుంచి పార్టీ విజయానికి కృషిచేశారని చెప్పారు. వల్లభు నారాయణమూర్తి పాలకొల్లు ఎంఎల్ఎ విజయానికి త్రికరణశుద్ధిగా కృషి చేశారని, రామరాజు పార్టీలో చేరకపోయినా టిడిపి విజయానికి పరోక్షంగా కృషి చేశారని అన్నారు. మాజీ ఎంఎల్ఎ అంగర రామ్మోహన్, కోడి విజయభాస్కర్ పాల్గొన్నారు.

లేహం ఫుడ్ ప్రాడక్ట్స్ కర్మాగారాన్ని నిలిపివేయాలి

తణుకు : తేతలి గ్రామ పంచాయతీ పరిధిలోని, సత్యవాడ రోడ్డులో ఏర్పాటు చేసిన లేహం ఫుడ్ ప్రాడక్ట్స్ కర్మాగారాన్ని నిలుపుదల చేసేలా తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ, మంత్రి కందుల దుర్గేష్ కృషి చేయాలని మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం తణుకు వైఎస్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేహం ఫుడ్ ప్రాడక్ట్స్ కర్మాగారాన్ని 2014–19 మధ్యన గేదెలు, గోవులను నిమిషాల వ్యవధిలో మాంసంగా మార్చే అధునాతన యంత్రాలతో కర్మాగారాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కర్మాగారానికి అనుమతులు అన్ని టిడిపి హయాంలో రావడం జరిగాయన్నారు. 2019–2024 మధ్యలో తాను ఎంఎల్ఎగా ఉండటం జరిగిందని, ఆ సమయంలో చాలా మంది ఆ కర్మాగారంపై ఉద్యమాలు నిర్వహించారని, ఆ ఉద్యమాల్లో తన దగ్గరకు చాలా మంది రావడం జరిగిందన్నారు. ఆ సమయంలో తనపై అపవాదులు కూడా వేశారని, దీనిలో నాకు వాటాలు కూడా ఉన్నాయని ఆరోపించారని తెలిపారు. తరువాత జిల్లా కలెక్టర్, పొల్యూషన్ అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో ఎటువంటి పశువధ జరక్కుండానే, వెంటనే నిలుపుదల చేయించడం జరిగిందని తెలిపారు. అప్పట్లో మాంసం ప్రాసెసింగ్ యూనిట్‌గా అనుమతులు తెచ్చుకున్నారని, కానీ అది కూడా నిలుపుదల చేశామని తెలిపారు. మరలా టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ కర్మాగారం తెరుచుకుందన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఒక్క గోవుని కూడా వధించకుండా అడ్డుపడ్డామని తెలిపారు. మాజీ కౌన్సిలర్ యండుగుపల్లి బలరామకృష్ణ, నాయకులు వి.సీతారాం, జల్లూరి జగదీష్ పాల్గొన్నారు.

కారుమూరి వ్యాఖ్యలకు ఖండన

తణుకు : తణుకు జాతీయ రహదారిలో తేతలి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న లేహం ఇండస్ట్రీ కూటమి ప్రభుత్వం వచ్చి, మరలా లేహం ఇండస్ట్రీకి పర్మిషన్ వచ్చిందని ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు మాటలను పూర్తిగా ఖండిస్తున్నామని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలో ఎంఎల్ఎ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఈ ఫ్యాక్టరీకి ఏ అనుమతులు ఉన్నాయో కారుమూరి నాగేశ్వరరావు మంత్రిగా పనిచేసిన సమయంలో ఆ అనుమతులు ఉన్నాయని, అప్పటిలో నేనే ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఆ అనుమతులను పేపర్ ద్వారా చూపించడం జరిగిందని అన్నారు. నాకు ఉన్న సమాచారం వరకు అక్కడ ఎటువంటి గోవధ జరగడం లేదని అన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, బసవ రామకృష్ణ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో యాత్రికుల రద్దీ

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆదివారం యాత్రికులతో కలకలలాడింది. యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కానుకలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో బండి ముత్యాలమ్మ భజన సంఘం ఆధ్వర్యంలో ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి మోకా అరుణ్ కుమార్, చైర్మన్ కడలి మాణిక్యాలరావుల పర్యవేక్షణలో సిబ్బంది, పాలకవర్గ సభ్యులు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రసాదం వితరణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

నేరాలు - ఘోరాలు

సినిమాకి వెళ్తూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పుష్ప 2 సినిమాకి వెళుతూ రెండు మోటార్ సైకిళ్లు ఢీకొని వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలైన సంఘటన భీమవరం మండలంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి భీమవరం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంప గ్రామానికి చెందిన సానబోయిన రమేష్(35), సానబోయిన మోహన్ రావు, సానబోయిన దుర్గ ప్రసాద్, కౌరు వాసు నలుగురు కలిపి పుష్ప సినిమా సెకండ్ షోకి వెళ్లేందుకు వెంప గ్రామం నుంచి బయలుదేరారు. విప్పర గ్రామానికి చెందిన జుత్తుగా వెంకటేశ్వరరావు జీవనోపాధి నిమిత్తం వెంప గ్రామంలో చేపల చెరువు వద్ద పనిచేస్తున్నాడు. అయితే శనివారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి కారణంగా శనివారం రాత్రి వెంకటేశ్వరరావు భార్యతో భీమవరం వచ్చి తిరిగి వెంప వెళ్లే క్రమంలో బేదపూడి సమీపంలో రమేష్ మోటార్ సైకిల్, వెంకటేశ్వరరావు మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొనడంతో రమేష్ తలకి బలమైన గాయం కావడంతో స్థానికులు సంఘటనా స్థలం నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రమేష్ మృతి చెందడంతో వెంకటేశ్వరరావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం వెంకటేశ్వరరావు చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అయితే మృతుడు రమేష్‌కు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. దీనిపై ఎస్ఐ ఐ.వీర్రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

రూ.8.85 లక్షల సొత్తు రికవరీ

భీమవరం టౌన్ : చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనమే పనిగా పెట్టుకుని, ఇంటి తాళాలు బద్దలు కొట్టి, దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.8 లక్షల 85 వేల విలువ గల బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నట్లు భీమవరం డిఎస్పి జై.సూర్య తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లాలోని పెంటపాడు మండలం చింతపల్లి గ్రామానికి చెందిన కండవల్లి సీతారాముడు తన 20 ఏటా నుంచి చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నాడు. టూ టౌన్ పోలీస్ స్టేషన్, పాలకోడేరు, అత్తిలి, గణపవరం, రావులపాలెం స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి బంగారం చైన్లు, నల్ల పసుపు తాడు, ఉంగరాలు, బ్రాస్లెట్, 124 గ్రాముల బంగారం, అరకిలో వెండి స్వాధీనం చేసినట్లు తెలిపారు. రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు ఇజ్రాయిల్, ఐ.వీర్రాజు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్ నిర్వాహకుని అరెస్ట్

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వేరువేరు ప్రదేశాలలో దాడులు నిర్వహించి ఒక ముద్దాయిని అరెస్టు చేసినట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ స్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఈ దాడులలో తాడేపల్లిగూడెం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, దొరబాబు, సిబ్బందితో అత్తిలి మండలం స్కిన్నెరపురం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 07 డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలను స్వాధీనపరుచుకుని, అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపారు.

పెనుగొండ : తణుకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఆదివారం పెనుగొండ మండలం వడలి గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఉప్పలపాటి బ్రహ్మయ్య(46) అనే వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడులలో ఎస్ఐ బి.లక్ష్మయ్య, హెడ్ కానిస్టేబుల్స్ ఎన్.అప్పలస్వామి, వై.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి

ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190

పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

అలనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - కాళ్ల

విద్యార్థులంతా ఎప్పటికీ అన్యోన్యంగా కలిసిమెలిసి ఉంటూ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కోట నరసింహామూర్తి అన్నారు. ఏలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2004–2005 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయులు కోట నరసింహామూర్తి, ఉపాధ్యాయులు ఎంవిబిఎన్.శర్మ, శ్యాంప్రసాద్, జాన్ బాబు, దేవ ప్రియ, పాండు రంగనాయకి, దుర్గేష్ బాబు గౌసిముద్దీన్, కృష్ణ, అలివేలు మంగతాయారు, శిరీష ప్రసాద్, అప్పారావు, సాయి వెంకటస్వామి, జె.లక్ష్మిలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి, ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. ప్రతిఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. 180 మంది పూర్వపు విద్యార్థులకు 130 మంది కుటుంబ సమేతంగా విచ్చేశారు. డాక్టర్, ప్రొఫెసర్, సాఫ్ట్‌వేర్ వివిధ వృత్తుల్లో స్థిరపడినవారు సమావేశమై ఏలూరుపాడు హైస్కూల్ అభివృద్ధికి రూ.50 వేలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు రేలంగి పెద్దిరాజు, సాగిరాజు మూర్తి రాజు, నిమ్మకాయల రాంబాబు, కె.రమ్య, బి.ప్రవల్లిక, జె.సమన్విత, కె.సతీష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.50 వేల విరాళం



2004–2005 పదో తరగతి పూర్వ విద్యార్థులు

వెస్ట్ బెర్రీ విద్యార్థినికి కాంస్య పతకం

భీమవరం టౌన్: ఇటీవల మలేషియాలో కౌలా లాంపూర్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లో తమ హైస్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని మంతెన ధృతి సమీక్ష కాంస్య పతకాన్ని కైవసం చేసుకుందని వెస్ట్ బెర్రీ హై స్కూల్ డైరెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. ఆదివారం స్కూల్లో విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి గుణ్ణం కృష్ణమోహన్, అధ్యక్షుడు నాగేశ్వరరావు, మెంటర్ నాగం సతీష్ బాబు మాట్లాడారు. ఈ టోర్నమెంట్ నవంబర్ 30వ తేదీ నుంచి ఈనెల 5వ తేదీ వరకు మలేషియాలో జరిగాయని, ఈ పోటీలకు 12 దేశాలకు చెందిన ప్రతినిధులు ప్రాతినిధ్యం వహించగా 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీలలో తమ క్రీడాకారిని కాంస్య పథకం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మహేష్ కుమార్, ప్రిన్సిపల్ సారా స్మిత, పాఠశాల అధ్యాపకులు సమీక్ష విజయం సాధించడానికి చూపిన కార్యసాధన, పట్టుదల, కృషిని ఎంతో అభినందించాలని కొనియాడారు.

16 నుంచి గ్రామసభలు

ఆకివీడు : ఈనెల 6వ తేదీ నుంచి జరగవలసిన రెవెన్యూ సదస్సులు వాయిదా పడటంతో వాటిని తిరిగి ఈనెల 13 నుంచి ప్రభుత్వం నిర్వహిస్తోందని, అయితే మండలంలో 16వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు చెప్పారు. మండలంలో ప్రతిరోజు రెండు గ్రామాలలో జరుగుతాయని అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు ఒక గ్రామంలోనూ, మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటల వరకు మరొక గ్రామంలోనూ జరుగుతాయన్నారు. ఈ సభలు ఈనెల 16వ తేదీన పెదకాపవరం, గుమ్ములూరు, 17వ తేదీన ధర్మాపురం, దుంపగడప గ్రామాల్లో జరుగుతుండగా 18వ తేదీన సెలవు కాగా 19న అయిభీమవరం, ఆకివీడులలో, 20వ తేదీన సెలవు కావడంతో 21న ఆకివీడు మాదివాడ కళ్యాణ మండపం 21 సిద్దాపురంలలో జరుగుతాయన్నారు. కాగా 22, 23 తేదీల్లో సెలవు కావడంతో 24న చినకాపవరం, తరటావ, 26వ తేదీన అజమూరు, కుప్పనపూడి, 28వ తేదీన కోళ్లపర్రు, చెరుకుమిల్లి గ్రామాలలో జరుగుతాయని తహశీల్దార్ తెలిపారు. ఈ సభలకు దేవాదాయ శాఖ, అటవీశాఖ, రెవెన్యూ శాఖ, స్టాంపుల రిజిస్ట్రేషన్ల శాఖ వారు ఒక రోజు తప్పనిసరిగా పాల్గొనాలనే నిబంధన ప్రభుత్వం విధించిందని ఆయన చెప్పారు.

జాతీయ స్థాయి పోటీలకు డిఎన్ఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని

పాలకొల్లు : స్థానిక శ్రీదాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని చెల్లూరి మాధవి గత శుక్రవారం ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో జరిగిన అంతర్ కళాశాలల యోగా పోటీల్లో పాల్గొని యూనివర్సిటీ స్థాయిలో నాల్గవ స్థానంలో నిలిచారు. ఈనెల 24 నుంచి ఒరిస్సాలోని కళింగ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనందుకు ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ లంకపల్లి రమేష్, విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

పేదలకు రగ్గుల పంపిణీ

పెనుమంట్ర : మానవ సేవే మాధవ సేవ అని మహనీయులు చెప్పిన మార్గంలో తోటివారికి చేతనైన సహాయం చేయడంలో ఆనందం దాగి ఉందని ప్రపంచానికి చెప్పిన బుద్ధుడు, మనిషిని కేంద్రంగా చేసిన ఆయన బోధనలు నేటికీ శిరోధార్యం అని భగవాన్ బుద్ధ సేవా సమితి వ్యవస్థాపకుడు తాడిపర్తి సంపత్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని పొలమూరు అంబేద్కర్ నగర్‌లోని గౌతమ రాజాగృహలో జరిగిన రగ్గుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా దాతృత్వం కలిగిన దాతల సహకారంతో పేదలు, వికలాంగులకు సేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం చిగురుపాటి శాంత కుమారి, కేతా రామకృష్ణ ఆర్థిక సహకారంతో 30 మందికి రగ్గులు పంపిణీ చేశారు. రిటైర్డ్ హాస్టల్ వార్డెన్ బింకం సూర్య ప్రకాశరావు, ఆరవ వార్డు మెంబర్ తాడిపర్తి ధనలక్ష్మి, సిఆర్.మోహన రావు పాల్గొన్నారు.

ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు : సిఐ

తాడేపల్లిగూడెం: ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం పట్టణ సిఐ ఎ.సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆదివారం తాడేపల్లిగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం స్టేషనుకు పిలిచి, సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. వారు ప్రస్తుతం జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. నిరంతరం మీ కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుందని, జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ప్రజలందరూ సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

మొగల్తూరు : ప్రజలందరూ సత్ప్రవర్తన అలవర్చుకోవాలని శృంగ వృక్షానికి చెందిన దత్త పీఠం సాయి దత్త నాగానంద సరస్వతి స్వామీజీ అన్నారు. మొగల్తూరులోని అభ్యాస కళాశాలలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 5వ తేదీన విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వంగల జగన్నాథ్ కిషోర్, ఆకన పనింద్రనాథ్, దాము మానేపల్లి సుబ్బారావు, పులపర్తి శ్రీను ఉన్నారు.

జామ మొక్కలు అందజేత

నరసాపురం : చిట్టవరం గ్రామ మాజీ సర్పంచి పోలిశెట్టి నాగలీల ద్వితీయ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలీలకు నివాళులర్పించేందుకు ఇంటికి వచ్చిన వారికి ఆమె భర్త పోలిశెట్టి సత్తిబాబు వినూత్నంగా అలోచించి 200 తైవాన్ జామ మొక్కలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు జామ మొక్కలను అందజేసినట్లు సత్తిబాబు తెలిపారు.

11న ఎస్‌సిఐఎంలో ప్లేస్మెంట్ డ్రైవ్

తణుకు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎపిఎస్ఎస్‌డిసి), నేషనల్ కెరీర్ సర్వీస్(ఎన్‌సిఎస్) ఆధ్వర్యంలో తణుకు ఎస్‌సిఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 11వ తేదీ బుధవారం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్లేస్మెంట్ డ్రైవ్‌లో భారత్ ఫైనాన్సియల్ సర్వీసెస్(ఇండస్ ఇండ్ బ్యాంకు), శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఫీల్డ్ అసిస్టెంట్, అసిస్టెంట్ సేల్స్ మేనేజర్, సేల్స్ ఆఫీసర్ వంటి విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 20–35 సంవత్సరాల వయసు కలిగిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని, ఆసక్తి ఉన్న వారు ఈ కింది నెంబరుని 9618560188 సంప్రదించాలని తెలిపారు.

పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

భీమవరం టౌన్ : ప్రతిభ కలిగి పేదరికంతో ఉన్నత చదువులకు వెళ్లలేని పేద విద్యార్థులకు దాతలు ఆర్థికంగా సహకరించాలని, పేద విద్యార్థులుగా ఎంతోమంది దాతల సహకారంతో ఉన్నత విద్యలో శిఖరాగ్ర స్థానాలు సాధించి ఉన్నతమైన ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారని ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. ఆదివారం బ్యాంకు కాలనీలోని ఎంఎల్ఎ అంజిబాబు నివాసం వద్ద పేద విద్యార్థికి శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యాన రూ.15 వేలు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అంజిబాబు మాట్లాడుతూ భీమవరం పట్టణంలో దాతలకు కొదవలేదని, ఈ తరహా విద్యార్థులకు తాను అండదండగా ఉంటానని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ అబ్బరాజు పవన్ కళ్యాణ్ అనే విద్యార్థి విష్ణు కళాశాలలో చదువుతున్నారని, రైస్ మిల్లర్ల తుమ్మలపల్లి శివ, డాక్టర్ రాయసం నరేష్, డాక్టర్ కిరణ్‌ల సహకారంతో రూ.15 వేలు ఎంఎల్ఎ అంజిబాబు చేతుల మీదుగా విద్యార్థికి అందించామని తెలిపారు. కారుమూరి సత్యనారాయణ మూర్తి, పవన్ కళ్యాణ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మహిళలు బలమైన ఆహారం తీసుకొని తగిన వ్యాయామం చేస్తూ, ఆరోగ్యంగా ఉండాలని, డైట్ కంట్రోల్ ద్వారా ఆహార సమతుల్యం పాటించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజశ్రీ తెలిపారు. స్థానిక ఉమర్ అలీషా జ్ఞాన మందిరంలో ఆదివారం తాడేపల్లిగూడెం డైమండ్స్ డైరెక్టర్ లయన్స్ డాక్టర్ దుర్గ నూకల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ అవగాహనా కార్యక్రమాన్ని జిల్లా జిఎంఎ కో ఆర్డినేటర్ లయన్స్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ప్రారంభించారు. లయన్స్ డాక్టర్ నూకల దుర్గ మాట్లాడుతూ ప్రాచీనభారతీయుల ఆహారపు అలవాట్లు, కట్టుబాట్లు పరిశీలించి ప్రస్తుత పరిస్థితికి అనుకూలంగా మన ఆహార అలవాట్లు మార్పులు చేసుకోవాలన్నారు. మనం తినే ఆహారంపైనే మన జీవితం ఆధార పడి ఉందన్నారు. త్వరలో ప్రారంభం కానున్న ఎన్‌విఆర్ ఎమర్జన్సీ కేర్ హాస్పటల్‌లో వైద్య నిపుణులైన వైద్యులచే, గ్రామీణ ప్రాంతం వాసులకు వైద్యం అందించాలనే తలంపుతో ఆహారం అలవాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైమండ్స్ లయన్స్ చెన్నారెడ్డి సతీష్, డాక్టర్ భాను సత్యనారాయణ, లయన్స్ చిక్కాల అంబికా, లయన్స్ మద్దుల సుభద్ర గుప్తా, కుందుం వెంకటేశ్వరరావు, అమల ధనలక్ష్మి, సుజాత, మురళీకృష్ణ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

గంజాయిపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ

ఆచంట: యువత గంజాయికి బానిసలు అయితే జైలు ఊసలు లెక్క పెట్టవలసిందేనని ఆచంట ఎస్ఐ వెంకటరమణ అన్నారు. గంజాయిపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయికి అలవాటు పడి మత్తుకు బానిసవుతున్నారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఈ మహమ్మారి బారిన పడి విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు, గంజాయి ముఠా కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్న ఏదో ఒక మార్గంలో తీసుకువచ్చి విక్రయించడం బాధాకరమన్నారు. ఎవరైనా గంజాయిని చాటుమాటుగా అమ్మినా, గంజాయి సేవించినా 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

విరగ పండిన నాము చేను

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

సాధారణంగా వరి పంట ఏడాదిలో రెండుసార్లు సార్వ, దాళ్వాగా దిగుబడికి వస్తుంది. అయితే రైతులు పశుగ్రాసం కోసం లేదా ముందుగా కోతకు వచ్చిన వరిచేలు కోసిన అనంతరం నేలలో తేమశాతం ఉండడం మూలంగా కోత కోసిన వరుదులు మల్లా చిగురించడం జరుగుతుంది. దీనినే నాము అని రైతాంగం పిలుస్తుంటారు. ఈ నాము చేను తయారై మళ్లీ రెండోసారి పంటకు చేరుకుని దిగుబడికి వచ్చిన సంఘటన పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు, మాజీ సర్పంచి నాగాబత్తుల దాసుకు చెందిన ఎకరం పొలంలో సార్వా దిగుబడి 30 బస్తాలుగా పండింది. అనంతరం రెండు నెలలకు మళ్లీ మోడ్లు చిగురించి నాము చేనుగా మారింది. ఆ చేను మంచి పంటని అందించింది. ఆ నాము చేనును మరలా వరి కోత యంత్రంతో కోసి ఒబ్బిడి చేయగా ఆరు బస్తాల దిగుబడి వచ్చిందని రైతు ఆనందం వ్యక్తం చేశాడు. దీనిపై వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వరరావును వివరణ కోరగా పైరు పంట దిగుబడికి అనుకూల వాతావరణం ఉన్న పరిస్థితులలో ఇలా జరుగుతుందని తెలిపారు.



పండిన నాముచేను..

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

నరసాపురం : నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. డివిజన్లోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. ప్రజలు తమ ఫిర్యాదులు, దరఖాస్తులను ఉదయం 10:30 నుంచి అందించాలని కోరారు

యండగండిలో నేత్ర వైద్య శిబిరం

ఉండి: మండలంలోని యండగండి గ్రామంలో కీర్తిశేషులు మంతెన శ్రీరామరాజు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐడియల్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పటల్ డాక్టర్ పెన్మత్స సూర్య సౌమిత్, డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు బేసిక్ పరంగా స్క్రీనింగ్ చేసి గ్లాసెస్ అవసరమైన వారికి వెంటనే సమకూర్చటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తామని వారు వివరించారు.

క్రీడల్లో రాణించాలి : పితాని

ప్రజాశక్తి - పెనుమంట్ర

క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ కోరారు. శనివారం రాత్రి మండలంలోని మార్టేరు ఎస్‌విజి హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో పదవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సీనియర్ ఛాంపియన్ మెన్ అండ్ ఉమెన్ పోటీలను ఆయన ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో రాణించే టాప్ 20 మెంబర్స్‌కు ప్రతి నెల రూ.75 వేలు ఖాతాలో జమ చేసి ప్రోత్సహిస్తుందని, ఈ ప్రోత్సాహం మార్టేరు బాస్కెట్‌బాల్ పోటీలతోనే ప్రారంభం కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, క్రీడల శాఖా మంత్రికి అభినందనలు తెలిపారు. బాస్కెట్ బాల్ ఆటకు పుట్టినిల్లులా భావించే మార్టేరులో మల్టీ పుల్ స్పోర్ట్స్ సెమీ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను దేశంలోనే అగ్రగామిగా చూడాలనే ఉద్దేశంతో స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్రప్రదేశ్ పైలెట్ ప్రాజెక్టుగా బాస్కెట్‌బాల్‌ని ఎంపిక చేయడం క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. బాస్కెట్‌బాల్ క్రీడల పరిశీలకుడు చెంగల్వరాయుడు మాట్లాడుతూ అనంతపురంలో బాస్కెట్‌బాల్ నేషనల్ టీం ఎంపిక చేస్తామని, 2026 జనవరిలోపే మార్టేరులో సెమీ స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. స్కూల్ గేమ్స్ సెక్రటరీ చక్రవర్తి మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ బాస్కెట్‌బాల్ అధ్యక్షులు చిర్ల బాలాజీ రెడ్డి, జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు సత్తి సుబ్బన్న రెడ్డి, ఆచంట జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, కోనాల శ్రీనివాసరెడ్డి, తేతలి రాజారెడ్డి, వెలగల నగేష్ రెడ్డి పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

వీరవాసరం: రెండవ బార్డోలిగా పేరుగాంచిన భీమవరంలో మూడు రోజుల పాటు జరిగే సిపిఎం మహాసభల ప్రాముఖ్యతను వివరిస్తూ వీరవాసరం మండలంలో ఆటో మైకు ద్వారా 23 గ్రామ పంచాయతీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా నాయకులు నరసింహామూర్తి అన్నారు. సిపిఎం కార్యాలయంలో పోతుల మృత్యుంజయ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ ఎర్రజెండా ప్రజలకు అండ అనే నినాదంతో అన్ని తరగతుల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలపైన, విద్యుత్ చార్జీల పెంపుదల, అదానీ అక్రమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముందు నుంచి పోరాటాలు చేయడంలో సిపిఎం ముందు ఉంటుందన్నారు. ప్రజలు పాక్షికంగాను, పరోక్షంగానూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 235/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

అండ్

ఆరేపల్లి నాగేశ్వరరావు అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: ఆరేపల్లి నాగేశ్వరరావు, S/o. నారాయణమూర్తి, డోర్ నెం. 4-102, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల బాలఫణి, S/o. యర్రయ్య, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 19-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 08-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 343/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

అండ్

బొర్రా శివకుమార్ అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: బొర్రా శివకుమార్, S/o. శంకరనారాయణ, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 19-5-11, 19వ బ్లాకు, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 18-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 08-12-2024 సెల్: 98662 59514

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 215/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం
-వాది

అండ్

వెలగన లక్ష్మీకొండ అండ్ అనదర్
ప్రతివాది -ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: వెలగన లక్ష్మీకొండ, W/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-112, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, డోర్ నెం. 22-5-8, 19వ బ్లాకు, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 19-12-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 08-12-2024 సెల్: 98662 59514

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No.27/2019 in O.S.No.317/2014

Between:
DHR: Tripurari Butchiraju
And
JDR's : Gostu Venkata Satyanarayana (Died), Gostu Pushpa Venkata Rama Suvarchala and 3 Others, Bantumilli Road, Gudivada.

పై నెంబరు E.P గ్రంథములో DHR కు రావలసిన డిక్రీ బాకీ నిమిత్తము JDR's తాలూకు E.P Schedule ఆస్తిని వేలం వేయు నిమిత్తము ది.**23-12-2024** సం॥ ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యెదుట పై సమయం లగాయితు పైకోర్టు వారి యెదుట JDR తాలూకు షెడ్యూలు ఆస్తి వేలం వేయబడును గాన వేలం పాటలో పాల్గొను వారు పాల్గొని పాటపాడుకోవలసినదిగా యావన్మందికి తెలియపర్చడమైనది.

Schedule

West Godavari District, Palakol Mandal, Palakol SRO Office, Palakol Municipality, RCC Building bearing D.No.6-2-56, in an extent of 128.7 Sq yards of site and a RCC building there is with in the following boundaries.
East: Municipal Road, **South:**Properry sold to Velpuri Sarojini, **West:** Municipal Tank. **North:** Property of Palepu Samudrudu.

With in the above boundaries RCC building in an extent of 128.7 Sq. Yards with all its accessories, easementary rights with electricity service etc.,
DHR Value : Rs.10,00,000/-
Amin Value : Rs.12,00,000/-

ఎన్.ఆనంద చక్రవర్తి, అడ్వకేట్
Narsapur నరసాపురం.
Dt.7-12-2024 సెల్:98491 45267